# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 061 శనివారం 12-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## అట్టహాసంగా రాష్ట్రస్థాయి యోగా పోటీలు ప్రారంభం






(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

భారత్ లో 2036 లో జరిగే ఒలింపిక్స్ యోగాలో తెలం గాణ రాష్ట్రం నుండి ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనా లని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ పోషకులు వుటుకూరి నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ లో శుక్రవారం జరిగిన 13వ రాష్ట్రస్థాయి సబ్ జూని యర్ , జూనియర్ బాల బాలికల యోగా చాంపి యన్షిప్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రపంచ దేశాల్లోని విభిన్న క్రీడలకు ఆధారం యోగా అన్నారు. మానసిక రుగ్మతలను దూరం చేస్తూ మనిషిని సదా ఉల్లాసంగా ఉత్తేజంతో కూడిన శరీర ధారుఢ్యానికి ఇది దోహదం చేస్తుంద న్నారు. చిన్నారుల మొదలు పెద్దల వరకు ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు వేదికగా నిలవడం సంతోషదాయకం అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ జిల్లాలో యోగా క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి గణనీయంగా సేవలందించినట్లు చెప్పారు. తమ అసోసియేషన్ కృషి ఫలితంగా 2004 నుండి కరీంనగర్ జిల్లా 16 సార్లు రాష్ట్రంలోనే ఓవరాల్ ఛాంపియన్ గా నిలవడం ఇక్కడి క్రీడాకారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. అంతర్జాతీయ స్థాయి యోగా పోటీలలో కరీంనగర్ జిల్లా నుండి ఎన్. సిద్ధారెడ్డి , ఆర్. ప్రణీత, బి.యమున టి మనోజ్ కుమార్ పి దేవయ్య ఎం ఉదయ్ కిరణ్ లు భారతదేశానికి ప్రాతినిథ్యం వహించి పలు పతకాలు సాధించారని చెప్పారు. యోగాలో రాణించిన క్రీడాకారులు ప్రొఫెషనల్ కోర్సులలో స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్ ద్వారా లబ్ధి పొందారని తెలిపారు.

తెలంగాణ యోగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహణలో మరోసారి కరీంనగర్ రికార్డ్ సృష్టించినట్లు చెప్పారు. ఈ రాష్ట్ర పోటీలో రాణించే క్రీడాకారులు రాజస్థాన్ లోని జైపూర్ లో వచ్చేనెల 3 నుండి జరిగే జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మల్లీశ్వరి రామకృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి. రమేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కమలాకర్, యోగా ఫెడరేషన్ డిస్ప్యూట్ కమిటీ సభ్యులు టి. మనోజ్ కుమార్, యోగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ, స్వరూప చారి ప్రశాంత్ ఆనంద్ కిషోర్, వి కిష్టయ్య రాష్ట్రంలోని వివిధ జిల్లాల యోగ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు..

## సుల్తానాబాద్ ఆల్ఫోర్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు..



ప్రత్యక్షసాక్షి, సుల్తానాబాద్

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నివ్వాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకల సందర్భంగా శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగం పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ పాఠశాలలో విద్యార్థులచే ప్రత్యక్షంగా నిర్వహిస్తూ, వారిలో అవగాహన పెంచుతున్నామన్నారు. దీంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందుతుందన్నారు. ప్రతి అంశంలో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటాయన్నారు. అనంతరం విద్యార్థులుపలు సాంస్కృతికకార్యక్రమాల్లో భాగంగా భక్తి గీతాలతో పాటు, పండుగ యొక్క విశిష్టత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను తెలియజేస్తూ, విద్యార్థుల ప్రసంగాలు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు, ఆద్యాంతం ఉత్సాహభరితంగా సాగాయి, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్‌గా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నియామకం..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి బీజేపీ ఎండోమెంట్ సెల్ మంచిర్యాల జిల్లా కన్వీనర్‌గా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సూచన మేరకు,బీజేపీ ఎండోమెంట్ సెల్ తెలంగాణ రాష్ట్ర స్టేట్ జాయింట్ కన్వీనర్ కొండమీది మల్లేశం సమన్వయంతో,రాష్ట్ర ఎండోమెంట్ సెల్ స్టేట్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్య ప్రకాష్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ను బీజేపీ ఎండోమెంట్ సెల్ మంచిర్యాల జిల్లా కన్వీనర్‌గా నియమించారు.

మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా,ఎండోమెంట్ సెల్ కార్యక్రమాలను మంచిర్యాల జిల్లాలో బలోపేతం చేస్తూ, దేవాలయాలు,ధార్మిక సంస్థలు, ధార్మిక కార్యక్రమాల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లాలోని మండల,అసెంబ్లీ నియోజకవర్గ గ్రామస్థాయి కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఎండోమెంట్



సెల్‌ను మరింత బలోపేతం చేయాలని కోరుకుంటూ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

## విశ్వ గాయత్రి యజ్ఞ మహోత్సవం కమిటీ సమావేశం..



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

అఖిల భారత విశ్వ గాయత్రి పరివార్ జగిత్యాల్ కొమ్మర వెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో విశ్వ గాయత్రి యజ్ఞ మహోత్సవం కమిటీ సభ్యులు ప్రతి నెల అమా వాస్యనాడు పౌర్ణమి నాడు గాయత్రి మాత యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు అమావాస్య యజ్ఞ మహోత్స వంలో బొందుకూరి శ్రీనివాస చారి అనంతలక్ష్మి దంప తులు పాల్గొన్నారు.మరియు విశ్వబ్రాహ్మణులు బైంసా వాస్తవ్యులు బ్రహ్మశ్రీ నాగమణి లింగాచార్య చారి వారి సతీమణి, విఠలాచారి వారి సతీమణి కుటుంబ సభ్యులు పాల్గొ న్నారు. అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ యజ్ఞం లో విశ్వబ్రాహ్మణ కుల బాంధ వులు భారతదేశంలో ఉన్న స్వర్ణకార కంచరి వాళ్లు కమ్మరి వాళ్ళు వడ్రంగి వాళ్ళు శిల్పి వాళ్లు కు చెందిన చేతివృత్తులు తక్కువ కావడంతో విశ్వకర్మ వాళ్ళు జీవనం గడవటం కష్టంగా ఉందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వ బ్రాహ్మణ కులాలకు జీవన అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండిన వయసు వారికి 8000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీ నిర్వాహకులు అశోక్ జి, కనపర్తి నాగభూషణ చారి, కనికరపు లచ్చన్న, కొమరవెల్లి శ్రీమతి లక్ష్మి, సుధాకర్ అన్న దంపతులు ఎల్లెందుల పురుషోత్తం చారి దంపతులు పాల్గొన్నారు.

## పోచమ్మ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రానైట్, టైల్స్ బహూకరణ..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయానికి పాశం కొమురయ్య, గోవిందుల స్వామి కలిసి సుమారు రూ.లక్ష విలువైన గ్రానైట్, టైల్స్‌ను బహూకరించారు. ఆలయ నిర్మాణ పనులకు అవసరమైన గ్రానైట్, టైల్స్‌ను ఆలయ కమిటీ సభ్యులకు వారు స్వయంగా అందజేశారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందని పాశం కొమురయ్య, గోవిందుల స్వామి తెలిపారు. దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో దేవాలయ నిర్మాణం పూర్తయితే భక్తులకు పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సౌకర్యంగా ఉ ంటుందని పేర్కొన్నారు. పోచమ్మ దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు, దాతలు, భక్తులు తమకు తోచిన విధంగా సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. దేవాలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని అందజేసిన పాశం కొమురయ్య, గోవిందుల స్వాములకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం ఇతర దాతలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం కొమురయ్య, గోవిందుల స్వామి పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడను ప్రారంభించిన డాక్టర్ నాగేశ్వరరావు..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో 62వ వార్షిక క్రీడలు సాంస్కృతిక పోటీల భాగంగా హాకీ గేమ్ ను ప్రారంభించిన మందమర్రి సింగరేణి హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం మానసిక ఉల్లాసం క్రమశిక్షణతో కూడిన ఆటలు మనుషులకు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులకు క్రీడలు మంచి ఉపశమనాన్ని ఇస్తాయని ఆయన అన్నారు. హాకీ విన్నర్స్ గా కే కే - ఫై గ్రూప్ హాకీ రన్నర్స్ గా కాసిపేట టు గ్రూప్ గెలుపొందినారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిఓ,ఎం. కార్తీక్ బెల్లంపల్లి బ్రాంచ్



కార్యదర్శి దాగాం మల్లేష్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివ కృష్ణ ,జనరల్ కెప్టెన్ శ్రీను క్రీడాకారులు పలువురు,పాల్గొన్నారు.

## డిజిటల్ పంటల సర్వేకు సహకరించండి

### సుల్తానాబాద్ వ్యవసాయ శాఖ అధికారి పైడితల్లి



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండల పరిధిలోని చిన్నబొంకూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం వ్యవసాయ అధికారి పైడితల్లి క్షేత్రస్థాయిలో సాగు భూములను సందర్శించి సర్వే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. వాలంటీర్లు మొబైల్ అప్లికేషన్ ద్వారా చేపడుతున్న జియో ట్యాగింగ్ విధానాన్ని, సాగు వివరాల నమోదును ఆమె పర్యవేక్షించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ప్రతి ఎకరాను పక్కాగా రికార్డు చేయాలని సిబ్బందికి మార్గదర్శనం చేశారు,రైతుల సమక్షంలో వాలంటీర్లు నమోదు చేసిన పూర్తి పంట వివరాలు తక్షణమే సంబంధిత రైతు నమోదిత ఫోన్ నంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా చేరతాయని పైడితల్లి వివరించారు. ఈ వివరాలను రైతులు క్షుణ్ణంగా సరిచూసుకోవాలి. ఒకవేళ సాగు విస్తీర్ణం, వేసిన పంట రకం లేదా సర్వే నంబర్లలో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే గుర్తించాలి. సందేశం వచ్చిన 72 గంటల వ్యవధిలోనే స్థానిక వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సవరణలు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. గడువు దాటితే రికార్డుల్లో మార్పులు చేయడం సాధ్యపడదనితెలిపారు,మండలంలోని వాలంటీర్ లకురైతులు సహకరించాలని కోరారు..

## ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావుకు ఘనంగా వీడ్కోలు..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

కరీంనగర్ ఎక్సైజ్ డిటిఎఫ్ లో విధులు నిర్వహించిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బదిలీపై వెళు తుండగా శుక్రవారం వీడ్కో లు కార్యక్రమం ఎక్సైజ్ డి టి ఎఫ్ కార్యాలయంలో సిబ్బంది నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావుని ప్రముఖ కవి రచయిత ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత మరియు కానిస్టేబుల్ రాజు రాజేందర్ సతీష్ అక్షర డ్రైవర్ సుంచు గోపి తదితరులు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావుని పూలమాల తో శాలువతో సన్మానించి సత్కరించి వీడ్కోలు తెలిపారు.


2లో


## తొలిమహిళా న్యూస్ రీడర్ ఆంధ్రా నైటింగేల్ మంగమ్మ


3లో


## హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !

# తొలిమహిళా న్యూస్ రీడర్ ఆంధ్రా నైటింగేల్ మంగమ్మ

## సెప్టెంబర్ 12...జోలెపాళ్యం మంగమ్మ జయంతి



జోలెపాళ్యం మంగమ్మ. అలనాటి రేడియో శ్రోతలకు సుపరిచితమైన పేరు. నేడు ఆకాశవాణి ప్రపంచము లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ అధ్వర్యములో పని చేస్తుంది. రేడియో వార్తలు నిబద్ధతకు, విశ్వసనీయతకు తొలినాళ్ళ నుండి పేరు పొందాయి. సమాచార వ్యవస్థ పటిష్ఠంగా లేని రోజుల్లో రేడియో వార్తల కోసం జనం ఆసక్తిగా ఎదిరి చూసే వారు. ఒకప్పుడు రేడియో మాత్రమే ఒక సమాచార సాధనంగా ఉన్న పాతకాలపు మరచి పోలేని రోజులలో, ప్రజలకు వార్తలు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రజలలో ఒకరిగా, అందరికీ ఆత్మీయులుగా వార్తా చదువరులు తమ తమ శైలులలో సుస్థిర స్థానం సంపాయించు కొన్నారు. ఆకాశవాణిలో వార్తా చదువరులుగా (చీజుఔ =జూాణజు=ా), ఎంతగానో ప్రాచుర్యం పొందిన వారిలో న్యూస్ రీడర్ల్సది ప్రధమ స్థానం. ఆ విధంగా తెలుగులో ఇటు ప్రాంతీయ కేంద్రాలైన విజయవాడ, హైద్రాబాదు నుండి వచ్చే ప్రాంతీయ వార్తలు, అటు హస్తిన నుండి వచ్చే జాతీయ వార్తలు ప్రజలకు కావలిసిన విశేషాలను నిర్ణీత సమయ సారిణి ప్రకారం తెలియ చెప్పేవి.

ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివే ఒక్కొక్కరిదీ ఒక్కొక్క బాణీ. ఎవరి స్టైల్ వారిదే. ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య,కపిల, కాశీపతి, శ్రీ వాత్సవ, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, పన్యాల రంగనాధరావు, వనమాలి ప్రసాద్, జోలిపాళ మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, తిరుమలశెట్టి ?శ్రీరాములు, అద్దంకి మన్నార్, వావిలాల రాజ్యలక్ష్మి, దుగ్గిరాల పూర్ణయ్య, ఏడిద గోపాలరావు వార్తలు చదవడంతో తెలుగువారి హృదయాలకు సన్నిహితులయ్యారు. ఇలా ఎందరో మహానుభావులు. ఎవరికి ఎవరు తీసిపోరు. వార్తలు మధ్య నుంచి విన్నా చదువు తున్నది పలానా అని చెప్ప గలిగేలా తమదయిన తరహాలో వార్తలు చదివే వాళ్ళు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో తెలుగు న్యూస్ రీడర్గా, ఢిల్లీ తెలుగు న్యూస్ విభాగంలో దశాబ్ధ కాలానికి పైగా సేవలందించిన మంగమ్మ తెలుగు రేడియో శ్రోతలకు చిర పరిచయస్థురాలు. "ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది జోలిపాళ్యం మంగమ్మ" అంటూ తెలుగు శ్రోతలకు వార్తలు వినిపించిన చిరపరిచిత స్వరం ఆమెది. జోలిపాళ్యం మంగమ్మతో పాటు , విభాగ అధిపతి దుగ్గిరాల పూర్ణయ్య, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి, కందుకూరి సూర్యనారాయణ, ఏడిద గోపాలరావు, అద్దంకి మన్నార్ తదితరులు ఆమె సహచరులు.

జోలెపాళ్యం మంగమ్మ

తెలుగు రచయిత్రి, రేడియో వార్తా చదువరి. మంగమ్మ ఆల్ ఇండియా రేడియోలో మొట్టమొదటి మహిళా న్యూస్ రీడర్గా ప్రసిద్ధురాలుగా పేరెన్నిక గన్నారు . ఆమె చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1925, సెప్టెంబరు 12న జన్మించారు. ఎం.ఎ., బి.ఎడ్ చదివారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈమెకు తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచ్, ఎస్పరాంటో, తమిళ, హిందీ భాషలలో ప్రావీణ్యం ఉంది. ఈమె ఆలిండియా రేడియో న్యూఢిల్లీలో 10 సంవత్సరాలు ఎడిటర్గా, న్యూస్ రీడర్గా విధులు నిర్వర్తించారు. 1962 నుండి నేషనల్ ఆర్కీవ్స్, ఢిల్లీలో పరిశోధనలు చేశారు. బోధనా రంగంలో సుమారు పాతిక సంవత్సరాల అనుభవం సంపాదించారు. ఈమె కేంద్ర సమాచార శాఖ, విదేశాంగ శాఖలలో కీలకమైన పదవులను నిర్వహించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొదలైన సంస్థలలో జీవిత సభ్యురాలు. ఇంకా ఈమె అనిబీసెంట్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఉపాధ్యక్షురాలిగా, గాంధీ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవల్ప మెంట్ అధ్యక్షురాలిగా, లోక్ అదాలత్లో సభ్యురాలిగా వివిధ హోదాల్లో సేవలను అందించారు. ఆమె ఇంగ్లీషు, తెలుగు భాషలలో పలు పుస్తకాలను రచించారు. న్యూఢిల్లీ తెలుగు అకాడమీ ఉగాది పురస్కారం, కుప్పం రెడ్డమ్మ సాహితీ పురస్కారం, సిద్ధార్థ కళాపీఠం (విజయవాడ) విశిష్ట అవార్డు మొదలైన సత్కారాలను పొందింది. సరోజినీ నాయుడు అనుయాయిగా ఈమె పేరు గడించారు. "ఆంధ్రానైటింగేల్" అనే బిరుదును పొందారు. తెలుగులో అచ్చయిన తొలి పుస్తకాలు (1746-1856), ఆంధ్రదేశంలో క్రైస్తవ మిషనరీల సేవ, ఇండియన్ పార్లమెంట్, శ్రీ అరబిందో, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, అనిబీసెంట్ పుస్తకాలను ఆమె తెలుగులో వెలువరించారు. అలాగే ప్రి ం టి ం గ్ ఇండియా, అల్లూరి సీతా రామరాజు, లాస్ట్ పాలెగార్ ఎన్కౌంటర్ విత్ ది బ్రిటిష్ ఇన్ ది సీడెడ్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 1846-1847, ది రేట్ స్కూల్స్ ఆఫ్ గోదావరి పుస్తకాలను ఆంగ్లంలో రచించారు. మదన పల్లెలోని తన స్వగృహంలో 2017, ఫిబ్రవరి 1వ తేదీన తన 92వ యేట వృద్ధాప్య సమస్యలతో మరణించారు.

**సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి**

# ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘన సన్మానం




టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా మంథని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్, ప్రైవేటు సంస్థలు మరియు కార్యాలయ సిబ్బంది తదితర విభాగాలలో మొత్తం 25 మందికి ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. మంథని మండల విద్యాధికారిణి దాసరి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, రెండవ వార్డ్ కౌన్సిలర్ నూకల కమల్, పాక్స్ పర్సన్ ఇంచార్జ్ కొత్త శ్రీనివాస్, రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు మంథని సురేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శ్రీజ రెడ్డి, ముత్తారం మండల విద్యాధికారి హరి ప్రసాద్, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, ఈదులపల్లి నరసింహారావు, ఆర్ రమేష్ లువిచ్చేసి ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయూలకు పురస్కారాలను అందజేసి పురస్కార గ్రహీతలను అభినందించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ భావి పౌరులను నిర్మించే గురుతరమైన బాధ్యతను కలిగిన ఉపాధ్యాయులు సమాజంలో ఉన్నతమైన పాత్రను పోషిస్తున్నారని, ఇకముందు కూడా పోషించాలని, తద్వారా సమాజమంతా బాగుపడుతుందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పెద్దపీట వేస్తున్నదని, విద్యారంగంలోని అన్ని కార్యక్రమాలను శరవేగంగా ముందుకు తీసుకెళుతున్నదని అన్నారు. వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల చేతుల్లోనే నిర్మాణం అవుతుందని, ఒక దేశాన్ని ఉన్నతంగా మార్చాలంటే ఆ బాధ్యత అంతా గురువులపైనే ఉంటుందని, కాబట్టి ఉపాధ్యాయుల పాత్ర ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీజా రెడ్డి మాట్లాడుతూ ఎన్ని వృత్తులు నిర్వహించనూ వాటన్నింటిలోకి అతి పవిత్రమైన, అత్యున్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, అలాంటి ఉపాధ్యాయులను స్మరించుకోవడం ఆనందదాయకమని అన్నారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెట్పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం..





డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి హాపురపాలక సంఘ కార్యాలయంలోశు క్రవారం చైర్ పర్సన్ గారి అధ్యక్షతన ఈరోజు కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి సమావేశంలో 06 అంశాలను పొందుపరుచగా అట్టి అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు యొక్క సమస్యలను నిధుల లభ్యత మేరకు విడతల వారిగా పరిష్కరిస్తామని తెలిపినారు వినాయక చవితి పండుగను పట్టణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపినారు ఇట్టి సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్ డి ఇ ఇ నాగేశ్వరరావు మేనేజర్ వెంకటలక్ష్మి జెఎఓ రమేష్ హాకౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు గజం లక్ష్మీ రవి మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శిగా గంట రాకేష్ నియామకం..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి గంట రాకేష్ కు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు. నియామక పత్రం అందజేసిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి జాతీయ లీగల్ సెల్ కో కన్వీనర్ అక్బర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం విడుదల చేసిన రాష్ట్ర స్థాయి పదవుల జాబితాలో గంట రాకేష్కు రాష్ట్ర కార్యదర్శి పదవి లభించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మందమర్రికి చెందిన రాకేష్ విద్యార్థి దశ నుంచే సామాజిక, విద్యార్థి సమస్యలపై చురుగ్గా పనిచేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో అడ్వకేట్గా ప్రాక్టీస్ చేస్తూనే, విద్యార్థి నాయకుడిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కమిటీలో చోటు దక్కించుకోవడం పట్ల విద్యార్థి, యువజన సంఘాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్కు మోరపెల్లి విద్యార్థుల ఎన్నిక..

ఎస్వి రమణ ప్రత్యక్ష సాక్షి జగిత్యాల



జగిత్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంతర్గం లో జరిగినటువంటి వివిధ రకాల ఈవెంట్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోరపల్లి విద్యార్థులు పాల్గొనడం జరిగింది . అందులో క్రింది విద్యార్థులు 1.కోకోలో సాయి సమర్థ్, 2.కబడ్డీ కొలిపాక మనోజ్ కుమార్, 3. 1500 మీటర్ల రన్నింగ్ అండర్ 17 మేడవేణి రిషిందర్, 4.600 మీటర్ రన్నింగ్ రేస్ అండర్ 14 శ్రీ సన్నిధి, 5. 200 మీటర్ రన్నింగ్ రేస్ అండర్ 14 సాత్విక్.... వారందరూ డిస్టిక్ట్ లెవెల్ కి సెలెక్ట్ కాబడినారు వీరిని పిఈటి సుప్రియ మేడం, సీనియర్ ఉపాధ్యాయులు ఏవిఎన్ రాజుగారు ప్రధానోపాధ్యాయులు బన్నగారు అభినందించారు. సర్పంచ్ కట్ట రాజేందర్ గారు, ఉ పసర్పంచ్ గంగరాజం గారు అభినందించారు

# పోతంగల్లో మండల స్థాయి సమీక్ష సమావేశం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి, పోతంగల్



నిజమాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో చందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసిల్దార్ రంజిత్, ఎంపీవో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సీజనల్ వ్యాధులు, వ్యవసాయ పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా చూడాలని సూచించారు. గ్రామాల వారీగా పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సర్పంచ్లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్కు విశేష ప్రశంసలు..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా జవహర్ బాల్ భవన్, న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ మేళా నవ భారత సాక్షరతా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. అడిషనల్ సెక్రటరీ అర్చనా శర్మ అవస్తి ఐ.ఏ.ఎస్ తెలంగాణ రాష్ట్రం స్టాల్ ను సందర్శించి, తెలంగాణలో ఉల్లాస్ పనితీరు బాగా ఉన్నదని ప్రశంసించారు. తెలంగాణలోని లంబాడీ జానపద సంస్కృతి, స్థానిక గిరిజన సాక్షరతా కార్యకలాపాలను వీక్షించి, మహిళా వాలంటీర్లు నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలను అభినందించారు.

సి.ఎస్.సి.ఎల్ ప్రొఫెసర్ ఉషా శర్మ మాట్లాడుతూ, ఉన్నత విద్యా విద్యార్థులను సైతం ఉల్లాస్ వాలంటీర్స్ గా తీసుకొని వారి ద్వారా అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేయమని తెలిపారు. కాశిపేట మండలంలోని లంబడీ తాండాకు చెందిన వాలంటీర్ రాజేశ్వరి 312 మంది గ్రామస్థులను అక్షరాస్యులుగాచేసినందుకు గాను, అదనంగా 32 మందికి ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ నేర్పించినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ సక్సెస్ స్టోరీగా ఇంటర్వ్యూ తీసుకోవడం జరిగింది. తదుపరి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా లంబాడీ నృత్య ప్రదర్శన, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శన మొదలైనవాటిని డిప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో డి.ఆర్.పి బండ శాంఖరి, శైలజ, రాజేశ్వరి, కవిత, జ్యోతి, భూమమ్మ, రాజు, హరి లాల్ ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్ మాట్లాడుతూ, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి ఉల్లాస్ ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని తెలిపారు. వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, విభిన్న పద్ధతులు ఈ మేళా ద్వారా వీక్షించడం వలన వారి పద్ధతులు, కార్యక్రమాలు మనం కూడా పాటించడం వలన అవుట్ పుట్ మెరుగు అవుతుందని తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా డెప్యూటీ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఉల్లాస్ సంబరాలలో ఎన్నో రాష్ట్రాల సక్సెస్ స్టోరీలు విన్న తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో తెలంగాణ టీం ఉల్లాస్ కార్యక్రమంలో మరింత ఉత్సాహంగా పాల్గొంటుందని వారు తెలిపారు.

# అంబేద్కర్ను అవమానించిన హమారా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలంటూ బీసీ సంఘాల ఫిర్యాదు..




పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ అంబేడ్కర్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హైదరాబాద్ వ్యక్తి నాగులారపు అలియాస్ హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా బీసీ, బహుజన సంఘాలు ఫిర్యాదు చేసాయి. మంచిర్యాల అసిస్టెంటు కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రకాశ్ కు శుక్రవారం రోజున రాతపూర్వక ఫిర్యాదు అందజేసారు. బిఎన్ఎస్సెస్ సెక్షన్ల ప్రకారం నిందితున్ని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. 1950 కాలంలో రాజ్యాంగ రచన సాగుతున్నపుడే మనువాదులు అడ్డుకుని మనుస్మృతియే ఈ దేశపు రాజ్యాంగం,కొత్త రాజ్యాంగం అవసరం లేదని వాదించారని వారు తెలిపారు.

నాడు రాజ్యాంగాన్ని ఒప్పుకోని వాళ్లే నేడు రాజ్యాంగం అమలై మెజార్టీ వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు హక్కులు దఖలు కావడంతో ఇలా రాజ్యాంగ నిర్మాతలను అవమాన పరుస్తున్నారని అంబేద్కర్ పై అవాకులు మాట్లాడుతున్న వారు మనువాదులు వదిలే బిచ్చపు మెతుకులకు ఆశపడుతున్న కిరాయి మనుషులేనని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హోం మంత్రిగా రేవంత్ రెడ్డి తన బాధ్యతలను పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవులనుభవిస్తున్న వారు రాజ్యాంగ నిర్మాతలకు అవమానం జరుగుతుంటే మౌనమెట్ల వహిస్తారని వారు ప్రశ్నించారు. జరుగుతున్న అవమానం అంబేద్కర్ కు కాదని దేశంలోని మెజార్టీ వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీలను మనువాదులు అవమానిస్తున్నారని తెలిపారు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛ పేరుతో దివంగత నేతలను కించపరిచే హక్కు ఎవరికీ లేదని వారు పేర్కొన్నారు. ఈ నిందితున్ని తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో పునరుక్తం కాకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, సామాజిక ఉద్యమకారులు మోతె రామదాసు, కైలాసం, షబ్బీర్ పాషా, పాటి రాజు, బుస్స యాదగిరి, అన్నం రమేష్, సముద్రాల బుచ్చన్న, మొగిలి తిరుపతి, శ్రీమన్నారాయణ, సమ్మ రాజయ్య, ప్రేమ్ రావు తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం..

## మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని




గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో ఈ నెల 8న మంథని రూరల్, మంథని అర్బన్, ముత్తారం, రామగిరి (ఎస్ జి ఎఫ్) జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ను ఘనంగా ప్రారంబించగా, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. "గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం -- క్రీడల ద్వారా ప్రతిభకు ప్రోత్సాహం" అనే లక్ష్యంతో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉ పాధ్యాయులు, నిర్వాహకులను ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాద్ది రాజు గౌడ్, ఆర్ టిఐ మెంబర్ మంథని సురేష్, పీఈటి దొమ్మటి రవి, కొమురోజు శ్రీనివాస్, వివిధ పాటశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగ నిరోధకతను పెంచే ఆహారమే మేలు..



వేసవిలో ఎండ వేడి తగలకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నామో.. వర్షాకాలంలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. వర్షాకాలంలో చిటపట చినుకుల మధ్య వేడివేడిగా ఏమైనా చిరుతిళ్లు తినాలనిపిస్తుంది. కానీ.. శరీరానికి పోషకాలు అందించే, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం, పండ్లు తినడం ఉత్తమం. పైగా ఇది సీజన్ మారటంతో జ్వరం, జలుబు, అలర్జీ, ఇన్‌ఫెక్షన్, అజీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వీటినుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే శరీరానికి శక్తి అవసరం. వ్యాధినిరోధక శక్తి అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో మన ఆరోగ్యానికి ఎంతో అవసరం కూడా. అందుకు తినాల్సిన పండ్ల గురించి తెలుసుకుందాం.

నేరేడు: సీజనల్‌గా వర్షాకాలంలో నేరేడు పండ్లు విరివిగా లభిస్తున్నాయి. వీటిలో కేలరీలు తక్కువ. ఇనుము, ఫోలేట్, పొటాషి యం, విటమిన్లు ఎక్కువగా ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారికి ఇవి మంచి చాయిస్. అజీర్తిని తగ్గిస్తాయి కూడా.

చెర్రీస్ : వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే పండ్లలో చెర్రీస్ ఒకటి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగాఉండే పండ్లు ఇవి. మెదడుపై ఒత్తిడి తగ్గించి ప్రశాంతతకలిగేలా చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లనుంచి కాపాడుతుంది.

అరటిపండ్లు : విటమిన్స్ ఎక్కువగా ఉండే అరటిపండు ఎంతో ఆరోగ్యం. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్తి సమస్యలను పోగొడుతుంది. పిల్లలకు అరటిపండ్లు చాలా మంచివి. రోజుకో పండైనా తినిపించాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది.

యాపిల్ :వర్షాకాలానికి తగ్గట్టు శరీరంలోయాక్టివ్ నెస్ కాస్త నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో జరిగే జీవక్రియ వేగం కూడా తక్కువగా ఉంటుంది. వీటిని అధిగమించేందుకు యాపిల్ పండు ఉత్తమం.

రేగు : వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. ఫ్లూ, జలుబు వంటి ఇన్ ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.

దానిమ్మ: ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తం పడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ రోజకొక పండైనా తింటే ఆరోగ్యంగా ఉంటారు.

బొప్పాయి : విటమిన్ 'సి' అధికంగా లబించే పండు బొప్పాయి. ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు పదార్థం ఎక్కువ. కాస్త మితంగా తీసుకోవడం ఉత్తమం.

పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..: తగినంతగా నీరు (హైడ్రేషన్) : వర్షాకాలంలో తగినంత నీరు త్రాగాలి. తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ శరీరానికి నీరు అవసరం. వర్షం వల్ల వచ్చే అధిక తేమ కారణంగా డీహైడ్రేట్‌కు కారణం అవుతుంది. రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం ద్వారా హైడ్రేట్‌గా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.

కషాయాలు, డ్రింక్స్: వర్షాకాలంలో అల్లం, హెర్బల్ టీలు, సూప్‌లు తాగాలి. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. అంతేకాకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గ్రీన్ టీ, చమోమిలే హెర్బల్ టీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

సీజనల్ ఫ్రూట్స్: సీజన్‌లో లభించే పండ్లను తినాలి. యాపిల్స్, బేరి, దానిమ్మ, నారింజ పళ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లు ఆరోగ్యకరమైన రోగ నిరోధక వ్యవస్థను పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లను నిరోధిస్తాయి.

విటమిన్ సి: రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహారంలో విటమిన్ సి ఉండే ఆహారాన్ని తినాలి. నిమ్మకాయలు, నారింజ పండ్లు, ద్రాక్ష పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. బ్రకోలీ, బెల్ పెప్పర్స్, కివీస్‌లో కూడా విటమిన్ సి సమద్ధిగా ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధుల నుంచి కాపాడుతాయి.

సమతుల భోజనం : వర్షాకాలంలో తేలికపాటి, సమతుల ఆహారం తీసుకోవాలి. లీన్ ప్రోటీన్స్, తణధాన్యాలు కలిసి ఉండే భోజనాన్ని తినాలి. వోట్స్, క్వినోవా, బ్రౌన్ రైస్ వంటివి తినాలి. చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రోటీన్స్ ద్వారా కండరాలు పెరుగుతాయి. కూరగాయలలో ఉండే ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉల్లిపాయలు, వెల్లుల్లి : వెల్లుల్లి, ఉల్లిపాయలు సహజంగా యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా, వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఇవి రక్షిస్తాయి.


స్ట్రీట్‌ఫుడ్స్ వద్దు : వర్షాకాలంలో బయటి ఫుడ్స్ తినకుండా ఉండటం మేలు చేస్తుంది. వాతావరణ మార్పుల కారణంగా బయటి ఫుడ్స్ ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయి.

కలుషిత ఆహారాన్ని తినొద్దు: మనం తీసుకునే ఆహారంపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. శరీరానికి సరైన పోషకాలు అందించకపోతే చాలా రకాల ఇబ్బందులు తలెత్తుతాయి. ఏటేటా ప్రపంచ వ్యాప్తంగా కలుషిత ఆహారం సమస్య తీవ్రమవుతోంది. ప్రపంచ జనాభాను కలుషిత ఆహారం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. మన దేశంలో 527 రకాల ఆహారాలు కలుషితం అవుతున్నాయని వివిధ నివేదికలు పేర్కొంటున్నాయి.

అసలు ఆహారం కలుషితం అంటే ఏమిటి? ఎన్ని రకాలు? తీసుకోవాల్సిన నివారణ చర్యలేమిలో తెలుసుకుందాం..

ఆహారం ఎలా కలుషితం అవుతుందంటే...: ఆహార ఉత్పత్తుల్లోకి బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, రసాయనాలు లేదా టాక్సిన్లు వంటి హానికరమైన పదార్థాలు,జీవులు ప్రవేశిస్తే అవి కలుషితమవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్ వంటి ఏదో ఒక దశలో ఆహార ఉత్పత్తులు కలుషితం అవుతున్నాయి. మనదేశంలో కలుషితమవుతున్న ఆహారాల జాబితాలో ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, సుగంధ ద్రవ్యాలు, ప్యాక్డ్ స్నాక్స్ వంటివి ఉన్నాయి. ఈ ఆహారాలు వివిధ రోగ కారకాలు లేదా రసాయనాలతో కలుషితం కావొచ్చు. వీటిని ఆహారంగా తీసుకుంటే రోగాల తీవ్రత పెరుగుతుంది.

పరిశుభ్రత పాటించకపోవటమే కారణం: ఆహారం కలుషితం కావటానికి అనేక కారణాలున్నాయి. పారిశుధ్యం లేకపోవటం, సరైన పరిశుభ్రత పద్ధతులు పాటించకపోవటం, ఫుడ్ ప్రాసెసింగ్ సరిగ్గా చేయకపోవటం, నిల్వ, రవాణా సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవటం కూడా ప్రధాన కారణాలే. అలాగే పురుగు మందుల అధిక వినియోగం వల్ల కూడా ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయి.





## హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే

# ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !





(హైదరాబాద్)

సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..:** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**డిండి..:** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ:** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి:** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది.ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..:** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు..'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..:** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి.

**శ్రీరాం సాగర్..:** హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు.


**శ్రీశైలం..:** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి.

ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..:** నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.


**సిటీ చుట్టూ థీమ్‌లు..:** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**అబ్బురపరిచే పార్కులు..:** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.





# కష్ట పడితేనే ఫలితం




గంగాపురంలో నివసించే రంగయ్య సోమరిపోతు. 'కష్ట పడకుండా కడుపు నిండి పోవాలనుకుంటాడు. ఒకరోజు 'ఇంట్లో సరుకులన్నీ నిండుకున్నాయి. గంజి కాచుకోవడానికి కూడా తిండి గింజలు లేవ'ని భార్య బాధ పడింది. ఊరి చివర కొండ మీద మహిమ గల ఆకుపచ్చరాయి ఉంటుందని ఆ ఊర్లో ఎప్పటి నుండో ఓ పుకారు ఉంది. ఆ మహిమ గల రాయిని ఎలాగైనా దక్కించుకుని కోరినవన్నీ ఉన్నచోటుకే తెప్పించుకోవాలని రంగయ్య కొండ ఎక్కాలని నిర్ణయించుకుని, ఇంటి నుంచి బయటికి వచ్చాడు. కొండ ఎక్కడం ప్రారంభించిన రంగయ్యకి అక్కడే ఉన్న ఒక ముసలి గొర్రెల కాపరి కనిపించాడు. అతన్ని అడిగి ఆ రాయి ఉన్న చోటుకి వెళ్దామనుకున్నాడు. 'మహిమ గల ఆకుపచ్చ రాయి ఉండే చోటు చూపించమ'ని తాతని అడిగాడు. రంగయ్య స్వభావం ఆతాతకి అర్థమైంది.

'కొండ పైకి చేరితే అక్కడ చాలా నల్ల రాళ్లు ఉంటాయి. అవన్నీ చిన్నగా ఉంటాయి. వాటి మధ్యలోనే నువ్వు వెతుకుతున్న ఆకుపచ్చని రాయి, మెరుస్తూ ఉంటుంది. అయితే కాళ్ళు తగలగానే, ఆ కనిపించే నల్లని రాళ్లు, రెట్టింపుగా పెరిగి పోతాయి. చేతి వేళ్ళు తగిలితేనే అవి మాయం అవుతాయని విన్నాను. కాబట్టి నువ్వు పైకి వెళ్లి ఆ నల్లని రాళ్లని చేతుల్తో ఎత్తి పారబోయి. అప్పుడు వాటి మధ్యలో నువ్వు వెతుకుతున్న ఆకుపచ్చ రాయి దక్కుతుంది' అని చెప్పాడు.

తాత చెప్పినట్లుగా రంగయ్య ఆవైపు వెళ్లాడు. అక్కడ చిన్న చిన్న నల్లని రాళ్లు చాలా కనిపించాయి. వాటిలో ఎక్కడ కాలు వేస్తే అక్కడ మరింత లోతుకి కాలు దిగబడిపోతోంది. ఆ రాళ్లల్లో ఆకుపచ్చరాయిని వెతకాలంటే నడుం వంచి చేతుల్తో వాటిని పక్కకి పారబోయాలి. కష్టపడడం ఏమాత్రం ఇష్టం లేని రంగయ్య, చాలాసేపటి వరకు అటూఇటూ ఆ నల్లని రాళ్లల్లోనే నడిచాడు.

అప్పుడే గొర్రెల కాపరి తాత అటువైపు వచ్చాడు. రంగయ్యని చూసి, 'చూడు బాబు.. నీకు ఎవరు చెప్పారో గానీ ఇక్కడ ఏ మహిమ గల రాయీ లేదు. రోజంతా కష్టపడి పనిచేసేవాడు ఇలాంటి రాళ్ల కోసం ఆశపడడు. శ్రమతోనే సంపద సృష్టించుకోవాలనుకుంటాడు. ఆ సత్యం నువ్వు గ్రహించనంత కాలం, ఇదిగో ఇలాగే ఈ రాళ్ల మధ్య లేని ఆకుపచ్చ రాయి కోసం వెతుకుతూనే ఉంటావు' అని చెప్పాడు. రంగయ్యకి తాత మాటలు బాగా అర్థం అయ్యాయి. తన తప్పు తెలుసుకుని, ఆ రోజు నుండి కష్టపడి పనిచేయడం మొదలుపెట్టాడు.

# ఎవరి ప్రత్యేకత వారిది



ఒక పంట కాలువలో నిగర్వి అనే కప్ప, గర్విష్ఠి అనే చేప నివసిస్తున్నాయి. వారిద్దరూ స్నేహితులే కానీ గర్విష్ఠికి ఈదటంలో తనని మించిన వారు లేరని నిగర్వితో చాలా సార్లు గొప్పలు చెప్పేది. చాలా సార్లు అలాఅనడం చూసిన తర్వాతఒకసారి నిగర్వి ఇలా అంది. 'ఈ పంట కాలువ ఇలా కిందికి ప్రవహిస్తుంది కదా, ఇక్కడ నుంచి మనం బయలు దేరి పంటకాలువ మలుపు వరకు వెళ్ళి తిరిగి మనం ఇక్కడకు ఎవరు ముందుకు చేరుకుంటారో వారే గొప్ప, సరేనా' అంది.

'ఓస్! అదెంత పని, ఇప్పుడే బయలుదేరుదాం' అని పోటీకి సిద్ధమైంది గర్విష్ఠి. ఇద్దరూ అలా ఆ పంట కాలువలో నీటి ప్రవాహం దిశగా ఈదడం మొదలుపెట్టారు. నీటి ప్రవాహం వాలుగా ఉండటంతో కప్ప కన్నా వేగంగా చేప ఈదుతూ మలుపు వద్దకు చేరుకుని తిరిగి ప్రవాహానికి ఎదురీదడం మొదలుపెట్టింది కానీ ఇంతకుముందు అంత వేగంగా ఈదలేక నెమ్మదిగా ఈదటం మొదలు పెట్టింది.

ఈలోపు మలుపు వద్దకు చేరుకున్న కప్ప ఈసారి ప్రవాహానికి ఎదురీదడం కాకుండా పెద్ద పెద్దగా గెంతుతూ సునాయాసంగా తిరిగి బయలుదేరిన ప్రదేశానికి చేరుకుంది. కాసేపటికి అక్కడకు చేరుకుని ఓడిపోయానని ఒప్పుకుంది గర్విష్ఠి.

'చూసావా మిత్రమా! ప్రతి జీవికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. నేను నీలాగ ఈదలేకపోవచ్చు అలాగే నీవు నాలాగ గెంతగలవా? అందుకే మనకుండే ప్రత్యేకతమ చూసుకుని గొప్పలు చెప్పుకోకూడదు' అని హితబోధ చేసింది నిగర్వి. దాంతో తన తప్పుని తెలుసుకుని 'ఇకపై గొప్పలు చెప్పన'ని హామీ ఇచ్చింది గర్విష్ఠి.

# ఘనంగా జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం జోరుగా ఉషారుగా సాగాయి జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ పలు ఉపన్యాసాలు ఇచ్చారు. పట్టణంలోని వాసవి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా తిరుమల హాస్పిటల్ సంబంధించిన డా ఆనంద్ బాబుహాపాల్గొని విద్యార్థులకు పలు మార్గదర్శక సూచనలు చేశారు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి చదువుల్లో రాణించాలని చదువు ఒక్కటే జీవితానికి మార్గదర్శకమని అన్నారు. అనంతరం పరీక్షల్లో అత్యధిక మార్పులు సాధించిన టాపర్లకు గోల్డ్ మెడల్స్ తో జ్ఞాపకాల అందజేసి సత్కరించారు గతంలో ఇందులో చదివిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మానాలు చేసి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో డ్యాన్సులతో



సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి లెక్చరర్లు కోలు రవి శ్రీనివాస్ నరేష్ ప్రవీణ్ విక్రమ్ సదానందం శ్రీధర్ సిబ్బంది పూసల రాజు పాల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కొండగట్టు బస్ ప్రమాద విషాదానికి నేటికి ఎనిమిదేళ్ళు..

## చరిత్రలో చీకటిరోజు సెప్టెంబరు 11... 2018



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

గమ్యం చేరుస్తుందనుకున్న ఆర్టీసీ బస్సు దారితప్పి 66మందిని పొట్టనపెట్టుకుంది. ఊర్లను వల్లకాడు చేసింది. 6 గ్రామాలను విషాదంలో ముంచింది., గుట్ట పై నుండి ఘాట్ రోడ్డు మీదుగా వస్తున్న బస్ ఒక్కసారిగా ప్రమాదం కు గురైంది, క్షణాల్లో అక్కడ ఆహాకారాలు, ఆర్తనాదాలతో ఆప్రాంతమంతా మారుమోగుతోంది. అప్పటికే చాలా మందిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు., జగిత్యాల ఆస్పత్రి ఆవరణలో చనిపోయిన వారి మృతదేహాలను ఉంచారు. మృతుల బంధువుల రోదనలు మిన్నంటాయి. కేటీఆర్, కవిత, ఈటల రాజేందర్ హెలికాప్టర్ ద్వారా అక్కడికి వచ్చారు. బాధితులను ఓదార్చారు., తప్పును ఆర్టీసీ అధికారుల మీదికి తోసేసి వెళ్లిపోయారు. శవాలను బంధువులకు అప్పగించడమూ జరిగిపోయింది. మరుసటి రోజు మృతుల గ్రామాల్లో దహన సంస్కారాలు జరిగిన తీరు సమాజాన్ని కలిచివేసింది. భారీ వర్షంలోనూ మృతులకు జరిగిన దహన సంస్కారాలతో ఆ 6 ఊళ్లు అగ్నికీలలుగా మారాయి. ఆతర్వాత రాజకీయ పార్టీలు బాధిత గ్రామాల పర్యటన చేశాయి. యథాతథంగా ప్రభుత్వం తన బాధ్యత మరిచింది. ఇప్పటికీ ఇంకా ప్రభుత్వ సాయం అందని కుటుంబాలు ఉన్నాయి. మొత్తంగా కొండగట్టు మహా విషాదానికి ఎనిమిదేండ్లు పూర్తయింది..

# కోటగిరిలో ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ ప్రెస్ మీట్.. ప్రభుత్వ తీరుపై ఆవేదన..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో రైస్ భవన్ లో ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ పటేల్ మాట్లాడుతూ.. కొందరు మిల్లర్లు చేసిన తప్పులకు జిల్లాలోని మిల్లర్లందరినీ దోషులుగా చూడటం సరికాదన్నారు.గత రెండు మూడు సీజన్లుగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్ )విషయంలో జరుగుతున్న జాప్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని, తాము కావాలని బకాయిలు పెట్టలేదని స్పష్టం చేశారు.మా ప్రధాన డిమాండ్లు ఇవే సీఎంఆర్ బకాయిలపై 25 శాతం జరిమానా ం 12 శాతం వడ్డీ విధించడం భారం అవుతుంది. రైస్ ఇండస్ట్రీ ఇప్పటికే నష్టాల్లో ఉంది. వేధించే ధోరణి ఆపాలి తడిసిన, రంగు మారిన ధాన్యం కేటాయిస్తే (సీఎంఆర్) శాతం రావడం లేదు. నాణ్యమైన ధాన్యమే కేటాయించాలి విజిలెన్స్ పేరుతో అర్ధరాత్రి తనిఖీలు, క్రిమినల్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయవద్దు. బకాయి చెల్లించడానికి కొంత గడువు ఇవ్వాలి ఇప్పటికే



7 రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా బకాయిలను మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించారని, మిగిలిన వారు కూడా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమను వ్యాపారులుగా కాకుండా ప్రభుత్వానికి భాగస్వాములుగా చూడాలని కోరారు.ఈ సమావేశంలో కోటగిరి, వర్ని,పోతంగల్, చందుర్, మోస్ర, మండలాల రైస్ మిల్లర్లు అధ్యక్షుడు శంకర్ పటేల్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిరాజ్, ప్రధాన కార్యదర్శి నిశాంత్ సెట్, కోశాధికారి అన్సర్, బాడీ మెంబర్స్ , జుబేర్ బాయ్ ,మహమ్మద్ సోయల్ నిసార్, అన్సర్, శ్రీనివాసరెడ్డి, తన్వీర్, తదితరులు పాల్గొన్నారు.

# మాపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం..

## మంథనిలో బీజేపీ నేత చంద్రుపట్ల సునీల్ రెడ్డి హెచ్చరిక

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

రాజకీయాల్లో ఉన్నవారికి వ్యక్తిత్వమే ప్రధానమని, కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఎదుటివారిపై అసత్య ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మంథని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవలో తమ కుటుంబానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని గుర్తుచేశారు. సీఎన్ రెడ్డి, నారాయణ రెడ్డి వంటి పెద్దల సిద్ధాంతాలను, విలువలను ఆదర్శంగా తీసుకుని నడుస్తున్నామని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తూ, సేవాభావంతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. సమాజ హితం కోసం 10 ఎకరాల భూమిని గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కోసం, భూమిని దేవాలయ నిర్మాణం కోసం విరాళంగా అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

నిరుద్యోగ యువతకు అండగా నిలవడానికి జాబ్ మేళాలు నిర్వహించామని, బ్యాంకులు, ఆసుపత్రుల ఏర్పాటుకు




తోడ్పాటునందించడంతో పాటు గోదావరి వరదలు, కరోనా వంటి విపత్కర సమయాల్లో ప్రజలకు నిరంతరం అండగా నిలిచి సేవలందించామని వివరించారు. ఎదుటివారిపై వ్యక్తిగత దూషణలు, బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని ఆయన గట్టిగా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామంతుల అశోక్, భూసారపు తిరుపతి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ ఎడ్ల సాగర్, మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు బొల్లింపల్లి లక్ష్మణ్, అయిటి మల్లేష్, కార్యదర్శి పార్వతి విష్ణు, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కుడ్ల గురుతేజ్, మండల ఉపాధ్యక్షులు ఎలవేని సమ్మయ్య, నాయకులు సాయి, శ్రీకాంత్, చందు, కొలక నరసయ్య, కెర్రె నాగయ్య, సోమారం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూచికలు లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు ప్రయాణికులకు ఇబ్బందులు

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లె తిరుమలపురం గ్రామాలలో రహదారులపై సూచిక బోర్డు లేక వాహనదారులు అయో మయానికి గురవుతున్నారు. గంగాధర నుంచి తిరుమలాపురం, గుంజపడుగు, గొల్లపెల్లి వైపు వెళ్లే. మార్గాల్లో ఏ దారి ఎటు వెళ్తుందో తెలియక దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు తికమక పడుతున్నారు. ఆర్అం డ్ బీ అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయులకు దళిత ప్రజా సంఘాల ఘన సన్మానం..

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని దళిత ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఇటీవల సెప్టెంబర్ 05 న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న దళిత సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయులు సీహెచ్. పోచయ్య, మంథని బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న, మరియు బోయినపేట (తెలుగుగూడెం) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బహుత్ కిషోర్లను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడం చాలా గర్వకారణమని, వారు అందించిన సేవలకు లభించిన గుర్తింపుగా గౌరవం ఈ పురస్కారాలను ఉపాధ్యాయు లలో మరింత నింపేలా భావించాలని వారు అన్నారు. అవార్డులతో ఉపాధ్యాయులపై బాధ్యత మరింత పెరుగుతుందని, విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను అందిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఉపాధ్యాయుల నిజమైన విజయం అని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.


సన్మానానికి స్పందించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "మాకు



లభించిన అవార్డుతో పాటు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మానం మాపై మరింత బాధ్యతను పెంచింది. మా సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రోత్సాహం విద్యార్థుల కోసం మరింత అంకితభావంతో పనిచేసేందుకు మాకు స్ఫూర్తినిస్తుంది" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల గట్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మణ్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం మంథని మండల అధ్యక్షులు కర్ణ కృష్ణ, దళిత నాయకులు కాసిపేట వెంకటస్వామి, కనుకుట్ల స్వామి, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# లలితకళాసమితి భవన ప్రాంగణంలో ఖాళీ స్థలాన్ని అక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని 12 వ వార్డు పరిధిలో గల లలిత కళా సమితి భవన ప్రాంగణంలో గల సంస్థ యొక్క ఖాళీ స్థలాన్ని ఆక్రమించటానికి ప్రయత్నించి ప్రభుత్వ నిధులతో నిర్మించిన బేస్మెంట్ ను ప్రవేట్ జేసీబీతో ధ్వంసం చేసి కందకం తవ్వి బెట్లు వేసి, అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా సంస్థ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి రెడీమేడ్ ప్రీకాస్ట్ వాల్స్ నిర్మాణం చేసి కలర్స్ కూడా వేసి ఉన్న అక్రమ ఆక్రమణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కళా సమితికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కళా సమితి తరపునహాహామున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌హాహాకి వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ మెట్‌పల్లి కీర్తి పతాక కళారంగ వైభవానికి నెలవైన సంస్థకు, కళా కారులకు న్యాయం చేయాలని కళా కారులు మున్సిపల్ కమిషనర్‌హాకిహావినతి పత్రం అందించామని వీలైనంత త్వరగా సంబంధిత అధికారులుహాహాఇట్టి సమస్యకు పరిష్కారం చూపించాలని లేనియెడల సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల ముందు మౌన దీక్ష చేపట్టాలని నిర్ణయించామని మరియు ఇదివరకే ఇట్టి సమస్యపై పాలు కళా సంస్థల సంఘాలు పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు మద్దతుతో నిర్వహించే నిరసన అలాగే పట్టణంలోని కుల సంఘాలు వ్యాపార సంఘాలు యువజన సంఘాలుహాహాసంక్షేమ సంఘాలు పట్టణ ప్రముఖులను కూడా కలిసి వారి మద్దతు కూడగట్టుకుని అందరి సహకారంతోహాతదుపరి నిరసన కార్యక్రమాల కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తామని లలిత కళా సమితి సంస్థ మీద దాడి మెటుపల్లి పట్టణ గౌరవానికే అవమానమని మెటుపల్లి పట్టణ గౌరవానికే ప్రతీక అయిన సంస్థకుహాహాపట్టణ ప్రముఖులు సంస్థను కాపాడుకునే ప్రతి కార్యక్రమంలో తామంతా కలిసివస్తామని సంస్థ సభ్యులతో తెలిపినట్లు గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో లలిత కళా సమితి అధ్యక్షులు గోధూరు మురళి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్ ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, జాయింట్ సెక్రటరీ మర్రి భాస్కర్ సభ్యులు విజయులు మానాల రాజారాం వర్మ అనంతం నాగభూషణ్ రహీం జయవీర్ శేఖర్ అనిల్ రవి తదితరులు పాల్గొనారు.

# మాచుపేటలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తొట్ల తిరుపతి యాదవ్..

**టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలో శుక్రవారం మాచుపేట గ్రామానికి చెందిన బంధారపు మల్లయ్య రాజు గారి తల్లి, ఇటీవల మృతి చెందిన కీర్తిశేషులు బంధారపు లక్ష్మి గారి చిత్రపటానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గారు. ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రొడ్డ బాపన్న పటేల్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క



కొమరయ్య గౌడ్, నాయకులు శంకేసి రాయమల్లు వారి బంధు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసిన చైర్మన్ రాధాకృష్ణ



**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసలలో 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూలు పిల్లలకు ఉచిత యూనిఫామ్స్, షూస్ ని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ పంపిణీ చేశారు..

అనంతరం పిల్లలతో కలిసి కౌన్సిల్ సభ్యులు మధ్యాహ్న భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల రాజమల్లు . ఈర్ల స్వరూపశేఖర్ . వర ప్రదీప్ . గాదాసు మంజుల రవీందర్ . తొర్రికొండ ప్రభాకర్ . శంకరమ్మ ఓదెలు . పట్టణ మహిళా అధ్యక్షురాలు బండ మాధవి , మెప్మా సంఘం మహిళలు,ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# సీపీ అంబర్ కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్..

**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ను పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలు, ప్రజలకు సంబంధించిన అంశాలపై సీపీ అంబర్ కిషోర్ తో చర్చించారు.అలాగే మంథని పట్టణంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు.గణపతి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలపై చర్చించిన చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించిన సీపీ అంబర్ కిషోర్ కార్యక్రమంలో వారివెంట మాజీ వార్డ్ నెంబర్ గుండా రాజు ముదిరాజ్ పాల్గొన్నారు



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com